# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



## రాజైన దావీదు (రెండవ భాగము)

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

దావీదు దక్షిణ ఇశ్రాయేలులో
యూదావారికి రాజుగా
ఉండగా, మిగిలిన
భాగములో సౌలు
కుమారుడైన
ఇష్బోషెతు
రాజుగా
ఉన్నాడు.



ఏడు సంవత్సరములు
యుద్ధము జరుగగా
దావీదు
అంతకంతకు
వర్ధిల్లాడు.





తన యిద్దరు సైనికుల చేతిలో ఇష్బోషెతు హత్య చేయబడ్డాడు.

అప్పుడు ఇశ్రాయేలు అన్నిగోత్రములనుండి ప్రజలు వచ్చి దావీదు రాజుగా పట్టాభిషేకము చేశారు.



ఎట్టకేలకు ఇశ్రాయేలు రాజ్యమంతటిపై దావీదు రాజుగా చేయబడ్డాడు.

తాను రాజైన తరువాత దావీదు
యెరూషలేమును పట్టుకొన్నాడు. అది
దావీదు పురముగా పిలువబడింది.



శత్రువులు రాకుండునట్లు దావీదు
యెరూషలేముచుట్టూ ప్రాకారమును కట్టించాడు.
ఫిలిష్తీయులను జయించుటకు మరియు శత్రువులపై
యుద్ధము చేయుటకు దావీదు సైన్యము వెళ్ళింది.





ఆ తరువాత దావీదు
దేవుని మందసమును
యెరూషలేముకు
తెప్పించాడు. దేవుడు
మోషేద్వారా యిచ్చిన
పది ఆజ్ఞలు మరియు
కొన్ని ధర్మవిధులు
దేవుని మందసములో
ఉన్నాయి.



దేవుని పరిశుద్ధతను
మరియు ఆయనకు
విధేయత చూపాలనే
విషయాలను
మందసము
ఇశ్రాయేలీయులకు
గుర్తుచేసింది.



ప్రారంభదినములలో
దావీదు అనేక యుద్ధములు
చేయవలసి వచ్చింది. కాని
దావీదు దేవునిముందు
తనను తగ్గించుకొని ఆయన
సహాయము కొరకు
వేడుకొనేవాడు.



తాను మంచి రాజమందిరములో
ఉండగా దేవుని
మందసము
డేరాలలో ఉండుట
చూచి దావీదు
నొచ్చుకొని
దేవునికి
ఒక గొప్ప
మందిరము
కట్టుటకు ...



... నిర్ణయించుకొని
ఆ విషయమును
నాతానుతో
చెప్పగా నీకు
తోచినదంతము
చేయమని
నాతాను
దావీదుతో
చెప్పాడు.



ఆ రాత్రి దేవుడు దావీదునొద్దకు ఒక సందేశాన్ని పంపించాడు. "నా సేవకుడవైన దావీదూ, నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ పితరులతో కూడ నిద్రించిన తరువాత నీ గర్భములోనుండి వచ్చిన నీ సంతతిని హెచ్చించి, ...



... రాజ్యమును అతనికి స్థిరపరచెదను. అతడు నా నామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును. అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను" అని దేవుడు నాతాను ప్రవక్త ద్వారా దావీదుకు తెలియజేసాడు.

యోనాతానును బట్టి నేను ఉపకారము
చేయుటకు సౌలు కుటుంబములో
ఎవడైన కలడాయని
దావీదు విచారింపగా
యోనాతానుకు
కుంటికాళ్ళుగల ...



... మెఫీబోషెతు ఉన్నట్టు తెలుసుకొని
అతని పిలిపించి- నీవు సదాకాలము
నా బల్లయొద్దనే భోజనము
చేయుదువని
చెప్పాడు.



దావీదు దేవునికి విధేయత చూపినంతకాలం దేవుడు అతనిని వర్ధిల్లజేసాడు. ఒక దినాన అనుకోని సంఘటన దావీదు జీవితములో జరిగింది.




దావీదు తన సైన్యమును
యుద్ధమునకు పంపి
తాను యెరూషలేములోనే
నిలిచిపోయాడు. ఒకానొక
దినమున ప్రొద్దు గ్రుంకువేళ
దావీదు పడకమీదనుండి లేచి
మిద్దెమీద నడుస్తూఉన్నాడు.

అప్పుడు స్నానముచేస్తున్న ఒక స్త్రీ కనబడింది. ఆమె పేరు బత్షెబ. ఆమె భర్త తనయొద్ద సైన్యములో పనిచేయుచున్నప్పటికి దావీదు ఆమెతో పాపము చేశాడు. నేను గర్భవతిని అని ఆమె దావీదుకు తెలియజేసినప్పుడు తాను చాలా సమస్యలో ఉన్నట్టు దావీదు తెలుసుకొన్నాడు.







దేవుని యెదుట
తన పాపమును
ఒప్పుకొనుటకు బదులుగా
దానిని కప్పిపెట్టుటకు దావీదు ప్రయత్నించాడు.
కాని ఆ ప్రయత్నాలేవి ఫలించలేదు. దావీదు బత్షెబ
భర్తయైన ఊరియాను యుద్ధములోనుండి పిలిపించి
అతనిని యింటికి పొమ్మనిచెప్పాడు.



తన ఉద్దేశ్యం
ఏమిటంటే పుట్టబోయే
బిడ్డకు ఊరియానే తండ్రి అని అందరిని నమ్మించడం
కోసం. తనతోటి సైనికులు యుద్ధభూమిలో ఉండగా
తాను యింటివద్ద ఉండుటకు ఊరియా యిష్టపడక
రాజు యింటి ద్వారము వద్దనే నిద్రించాడు.

దావీదు మరింత ఘోరమైన పాపము
చేశాడు. ఊరియాను గట్టిగా
యుద్ధము జరుగుచోట
ఉంచి చంపబడునట్లు
ఒక ఉత్తరమును వ్రాసి
దానిని ఊరియా ద్వారానే
పంపించాడు. అతడు
చనిపోయినపుడు అతని
భార్యయైన బత్షెబను దావీదు
తన భార్యగా చేసుకొన్నాడు.



దేవుడు తన సేవకుడైన నాతానును దావీదు వద్దకు పంపి అతడు చేసిన పాపమును తెలియజేసాడు. ధనవంతుడు పేదవాడిని గురించిన కథను నాతాను దావీదుకు చెప్పాడు. ధనవంతునికి అనేక వందల గొర్రెలు ఉన్నాయి. కాని పేదవానికి ఒకేఒక గొర్రెపిల్ల ఉంది, దానిని అతడు తన సొంతకూతురిలా చూసుకొన్నాడు.



మార్గస్థుడొకడు ధనవంతుని యొద్దకు రాగా తన గొఱ్ఱెలలో దేనిని ముట్టక, ఆ దరిద్రుని గొఱ్ఱెపిల్లను పట్టుకొని తన వద్దకు వచ్చినవానికి భోజనము సిద్ధముచేశాడు.





దావీదు దానిని విని
కోపముతో “అట్టి
పనిచేసినవాడు
మరణమునకు
పాత్రుడు” అని
నాతానుతో అన్నాడు.

ఆ మనుష్యుడవు నీవే అని నాతాను దావీదుతో చెప్పాడు. ధనవంతుడు చేసిన తప్పు కంటె దావీదు పెద్దతప్పు చేశాడు.



దావీదు చేసిన దుష్కార్యమును దేవుడు అతనికి
చూపించాడు. తాను చేసిన తప్పుకు పశ్చాత్తాపపడి
నేను పాపముచేశానని దేవుని
సన్నిధిలో ఒప్పుకొన్నాడు.
దేవుడు దావీదు చేసిన
పాపమును క్షమించాడు.
కాని బత్షెబకు
పుట్టిన బిడ్డ
చనిపోయింది.





దావీదు చేసిన భయంకరమైన పాపమును దేవుడు క్షమించాడు. బత్షెబకు మరియొక కుమారుడు పుట్టగా అతనికి సొలొమోను అను పేరు పెట్టారు. దావీదు తరువాత అతడు ఇశ్రాయేలు రాజ్యాన్ని పరిపాలించాడు. దావీదుకు ఇంకనూ అనేక మంది పిల్లలు పుట్టారు. వారిలో కొందరు దావీదుకు దుఃఖము పుట్టించారు.

రాజైన దావీదు (రెండవ భాగము)

ఈ కథను మనము బైబిలులో

2 సమూయేలు 1-12 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే
వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్గు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ఎల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16